రంగనాథంకూడా ఒకప్పుడు వాళ్ళతోచేత
కలిపినవాడే. కానీ, కూడూగుడ్డా పె
ఉద్యమం దేనికి దారితీస్తుందో అతనికి అ
కాలేదు. ఆసంగతి పరోక్షంగా అనుకోడా
కూడా వాళ్ళనాయకుడు చిరంజీవి ఒప్పు
లేదు. 'ఒరే నీకూ నాకూ కాదురా నా
వేళ్ళు లోపలకు వెళ్ళవలసింది .... నిజ
దోపిడీకి గురయ్యే అనామకులూ, అమ
కులూ ఎక్కడపడితే అక్కడ లక్షలసంఖ్య
ఉన్నారు. పొద్దస్తమానమూ కష్టపడినా
కింత ముద్దెరుగని శ్రమజీవుల గురిం
మనం ఆలోచించ వలసింది....'

ఇదేదీ తమ కాదనరు. నిజమే.
ముసలితల్లీ. చదువు అబ్బని తమ్ము
పెళ్ళాం, ఇద్దరు పిల్లలూ తనతో కలిపి
ఆరుగురూ ఎలా బతకాలని? కత్తిలా
చిరంజీవి చూపు తట్టుకోలేకపోయాడు.
క్షుద్రుడయినా పట్టెడు అన్నం పెట్టలేని
చాతకాని తనం గుర్తుచేసే ఇంట్లో
చూపులు తట్టుకోలేక పోయాడు. రంగన
మాత్రం ఊర్కొంచి ఉన్నట్టుండి వ
మయ్యాడు.

ఆ మూడునెలలూ ఎలా గడుపుకొచ
వాళ్ళకే తెలియాలి. ఇంట్లో ఏదుంటే
అమ్ముకుని ఆరోజుకి ఇంత గంజికాచ
స్థితిమంచి—అద్దెకున్న పాకనుంచి యజ
పీక పట్టుకుని బయటకు గెంటితే చెట్టు
చేరిన స్థితికి-వచ్చేశారు. సరిగా ఆ
తోచని స్థితిలోనే రంగనాథం తిరిగివచ
గంపెడంత ఆశ మోసుకువచ్చాడు.
స్టేషనుకి తీసికెళ్ళేడు. టిక్కెట్టు క
చేతిలో పాతికరూపాయలుపెట్టి బతిమా
అందర్నీ ఎలాగో ఆవూరు చేర్చగలిగేడు

తనవూరు కాకపోతేనేం, తన భా
పోతేనేం. తనకింత అన్నం పెట్టిన
ఏదయినా అది మన్నించదగినదే గదా!
చేత్తో పట్టుకుని బయలుదేరిన తనకు ప్ర
రైల్లోచెప్పేరు. ఫలానా ఆఫీసరుగారి
తెలుగుచెప్పే మేష్టారు కావాలని. ఎన్ని
చావుదెబ్బలు తిన్నా ఆశన్నది మా
గనక ప్రయత్నించాడు. ఈసారి నిరాశ
రవలేదు. వాళ్ళకి తెలుగొక్కటే
ఇంగ్లీషుకూడా చెప్పగలిగేవాళ్ళు కావాలి.
కొక్కాళ్ళకేగాదు. ఊళ్ళో ఇంటికొచ్చి
చెబితే చెప్పించుకునేవాళ్లు ఇంకో నల
దుగురు ఉన్నారు.

# ఫారెస్టు కాలనీ

## అవసరాల రామకృష్ణారావు

'పిల్లలకి నేనేం చెప్పాలో బోధపడింది.
మరి మీరేం ఇస్తారో....' అని తను మొట్ట
మొదటిరోజు నసిగిన సంగతికేంగాని. భైరవ
మూర్తి జవాబు జన్మలో మరచిపోలేడు ...
'చదువు అబ్బిందిగాని జ్ఞానం రాలేదయ్యా
పంతులూ నీకు!' అని పకపకనవ్వి ఆ తర్వాత
ఇలా కంటిన్యూ చేశాడు. 'ఆగొడ్డు మంచి
దయితే అక్కడే అమ్ముడుపోను!' అంటారు
నువ్వెప్పుడూ వినలేదూ? చలామణీ అవా
లంటే లౌక్యం ఉండాలయ్యా వెర్రినాయనా!
పాతికిచ్చేను, ఏభయ్యిచ్చేను. ఆరుగురు
మనుషులంటున్నావు. దాంతో మీరు బతి
కెయ్యలేరు గదా.... రెండునెలలపాటు మా
వీధిగదిలోవుండి మా పిల్లలికి పాఠాలుచెప్పు.
మొట్టమొదట మా పిల్లలకి నువ్వునచ్చితే,
ఇంకా తెలుసున్న ఇద్దరు ముగ్గురు ఆఫీసర్ల
పిల్లలున్నారు, చెబుతాను, వాళ్ళ దగ్గర
నువ్వేం పుచ్చుకుంటావో వాళ్లునీకేం ఇస్తారో
అది మీరూమీరూ చూసుకోవలసిందే. కాస్త
నువ్వు కాలునిలదొక్కుకోదలిస్తే—వీధిగది
నుంచి ఔట్ హౌస్‌కి నీకు ప్రమోషనిస్తాను.
ఆరెండు గదుల్లోనూ మీరువుండి వండుకో
వచ్చు.

'అంతేసుమా నేను నీకిచ్చేది!' అన్నట్టు
భైరవమూర్తిగారు తేల్చేసినా పాపం ఆయన
అంతటితో సరిపెట్టి ఊరుకోలేదు. పేరుకి
అవుట్ హౌస్‌గాని ఆపాటి ఇంట్లో తనూ తన
కుటుంబానికి జన్మలో కాపురంచేసే స్తోమత
లేదు. ఇల్లు ఫ్రీ. ఇంటిముందు ఖాళీజాగా ఫ్రీ.
దీపాలు ఫ్రీ. మంచినీళ్ళు ఫ్రీ. అంతేనా?
రూపాయిపావలా పెట్టి ఓనాడు యింటి
ముందునుంచి వెళ్ళే కట్టెలమోపు వేయించు
కున్నాడని రంగనాథాన్నిచూసి ఎంతో నొచ్చు
కున్నాడు భైరవమూర్తిగారు.

'అవునూ, నెలనెలా జీతం ఇస్తున్నా
నటయ్యా నీకు? మా పిల్లలికి చదువు చెబు
తున్నావు గనక ఉండడానికి వసతి కల్పిం
చాను. వెసలుబాటు చూపించాను. అంతేనా
డబ్బు చేతిలోపెట్టానా? క్లాస్ వన్ ఆఫీసర్ని
నేనే ఖర్చుపెట్టనప్పుడు అలా చెయ్యడానికి
నువ్వెంత వాడివోయ్? కానీ ఖర్చుపెట్టకుండా
సరకు సంపాదించే ఉపాయంకోసం ప్రతి
క్షణం వెయ్యికళ్ళలో వెదకాలి....జరిగిందేదో
జరిగింది. ఇలాంటి పొరబాట్లు యికముందు
మాత్రం చెయ్యకు. మన బంగళా పెరటి
గోడనానుకొని పెద్దషెడ్డు ఉంది చూడు.దాన్లో
వున్న వంటచెరుకుతో ఓ ఏనుగుని తగుల
బెట్టవచ్చు. ఎంత కావలిస్తే అంతతీసి వాడు
కోవచ్చని మీ ఆడవాళ్ళకి చెప్పు....ఏవిటలా
తెల్లబోయి చూస్తున్నావు?ఈ డివిజన్‌లోవున్న
ఫారెస్టుకంతా మకుటంలేని మహారాజునినేను.
మా ఇంట్లో మాపిల్లలకి చదువు చెప్పుచున్న
నువ్వు కట్టెపుల్లలు కొనుక్కోడం నాకు తల
కొట్టేసినట్టు గాదూ? మీ కుర్రాడు తెలీక వీధి
మొగదలకి వెళ్ళి పిల్చుకొచ్చినట్టున్నాడుగానీ
ఈవైపు యిలాంటివి అమ్మకానికి తేవడానికి
వారికెన్ని గుండెలు! నేనేకాదు, మాఫారెస్టు
డిపార్టుమెంట్‌లో కొత్తగా చేరిన ఎల్డీగాడ
యినా ఎట్ట ఏగానీపెట్టి పొయ్యికిందకి పుల్లలు
కొననదే! మనం ఫారెస్టుకాలనీలో ఉన్నా
మయ్యా వెర్రిపంతులూ!

రంగనాథం కళ్ళుగిర్రున తిరిగిపోయాయి.
కాస్త కుదుటపడ్డాక, చూపునిలదొక్కుకున్నాక
తనచుట్టూరా మరికాస్త తేరిపార చూశాక,
ఆశ్చర్యంతో అతని కళ్ళు ఏరోజుకారోజు
మరింత పెద్దవవసాగాయి.

ఆపేటని 'ఫారెస్ట్ కాలనీ' అంటారు.
ప్రభుత్వ అటవీశాఖ ఉద్యోగస్థులలో యించు
మించు అన్నితరగతుల సీనియర్సుకి అక్కడ
క్వార్టర్సువున్నాయి. ఆఫీసుదగ్గర వేరే బాచి
లర్స్ మెస్‌వుంది. ఊళ్ళో అక్కడక్కడ
కొద్దిమంది లేకపోలేదుగాని తక్కిన చాలా
మంది ఎంప్లాయీస్ అక్కడే వున్నారు.
వాళ్ళలోకూడా ఒకరిద్దరు తెలుగు వచ్చినవారు
లేకపోలేదు. తెలుగు రాకపోయినా చాలా
మందితో హిందీగానీ, ఇంగ్లీష్‌గానీ మేనేజ్

చెయ్యవచ్చు. వాళ్ళ పరిచయంతో యే ది అయేసరికి చాలా భోగట్టా సేకరించి అతను. అటవీసంపద అడవిపాలు కాకు ఉండటానికి ప్రభుత్వం అటవీ సంరక్ శాఖని ఏర్పాటు చేసింది. హద్దులు యేర చింది. అడుగడుగునా కట్టుబాట్లు విధించి కొంత విస్తీర్ణం ఆక్రమించి రిజర్వ్ ఫా అంది. ఆ ఆవరణచుట్టూ ఇంత వెడలు రోడ్డులాంటిది ఏర్పరచడమే గాకుండాలో ప్రతి చెట్టుకీ గొడ్డలి గుర్తుపెట్టించి, నెం ఏర్పాటుచేసింది. అడవికి సంబంధించిన సంపదా తరలించుకొని పోకుండా ఫా ఎంట్రెన్సుమొదలు, రైలుగేటుదాకా గేట్లూ చెక్‌పోస్టూ ఏర్పాటుచేసి 'కాకు దూరని కారడవి' అనే పేరు సార్థ చేసింది. కాని పలుగాకుల్ని పట్టుకోవ మాత్రము ఎవరి తరమూ కాలేదు. అ కంట్రాక్టు తీసుకునే షావుకార్లు, ఇ ఇందులో ఏది యింటికి తరలిస్తే ఎక్కు ఉపయోగంగా ఉంటుందో!' అని అనుక్షణ ఆలోచించి పనిచేసే అటవీశాఖ వివిధస్థాయి ఉద్యోగులూ-ఇంకొకరి చేతిలో వనసంప చిక్కకుండా పాపం యథాశక్తి కాపాడుతు వున్నారు. ఇంటిదొంగను పట్టుకోడం అస ఈశ్వరుడికే ఇష్టంలేదు! సగటున అం దొందల జీతం, కనీసం అయిదుగురు సభ లున్న కుటుంబం గల ఆ శాఖ ఏ సామాన ఉద్యోగి జీవితంలో అయినా ఓ దశాబ్దం ప కించండి. మొగపిల్లలకి మంచి చదువులూ ఉద్యోగాలూ. ఆడపిల్లలకి ఆస్తులు న్న మొగుళ్లు. పెళ్లాలమెడల్లో ఇంతింత లే: బంగారం కట్టలు. స్వగ్రామాలలో ఒకటో రెండో ఇళ్లు. ఇదంతా ఏగాలిలోంచి కొట్టుక వచ్చిందో 'ఈశ్వరుడు' ఎరుగడా?

ఈరకపు ఆలోచనలకి అలవాటుపడ్డ రంగనాథానికి ఏ రాత్రివేళో చిరంజీవి జ్ఞాపకానికి వచ్చి మరి నిద్రపట్టేదికాదు. 'పేరుకి మాత్రమే ఇది ప్రజాస్వామ్యం. జరుగుతున్న దంతా ధనస్వామ్యమే. ఏ ఉపకారం జరిగినా డబ్బున్న వాళ్ళకే. ఈ పద్ధతి మారిపోవాలి ఈ వ్యవస్థ సమూలంగా తుడిచి పెట్టుకుపోవాలి' అనే అతని ప్రవచనాలు పదే పదే చెవిలో గింగురు మనేవి. కడుపునిండా ఇంటిల్లిపాదికీ తిండి లభించడమే కాకుండా కొద్దిపాటి సుఖజీవనానికి కూడా ఇప్పుడిప్పుడు అలవాటు పడుతున్న అతనికి ఏ తప్పో చేస్తూ పట్టుబడిపోయినట్టు ముచ్చెమటలూ పోసేవి. తెలిసిన తక్కినవాళ్ళ మాటకేంగాని భైరవమూర్తితో రోజురోజుకీ పెరిగిపోతున్న సాన్నిహిత్యమే అతనికి ఆ డిపార్ట్‌మెంటు గురించి అన్ని వివరాలూ తెలియజెప్పేవి. ఇంట్లోవాళ్ళు అతని మాటని ఆట్టే లక్ష్య పెట్టరనీ, ఏం చెప్పినా బుర్ర ఊపే శ్రోత కోసం భైరవమూర్తి ఎంతో వాచిపోయి ఉన్నాడనీ రంగనాథం ఎరుగడు. బుర్ర మాత్రమే ఊపు తున్నాడనీ, రంగనాథం మనసు సాధారణంగా తను చెప్పిన దానికి తిరగబడుతూ ఉంటుందనీ భైరవమూర్తి ఎరగడు. పెద్ద ఆఫీసరుతో సాన్నిహిత్యం కాదుగాని తక్కిన ప్రభుత్వ శాఖలు పనిచేసే తీరుతెన్నులు కూడా అంతో ఇంతో అవగతమౌతూ వచ్చాయి అతనికి. 'అన్నీ అలాగే ఏడుస్తున్నాయి. ఓ కాలేజీ బాగా నడుస్తోందనా, ఓ హాస్పటలు దివ్యంగా అఘోరిస్తోందనా? కరప్షన్లో ఓదాన్ని ఓటి మించిపోయి ఉన్నాయి. ఈ జాతి నరనరాల్లోనూ లంచగొండితనం నిండిపోయి ఉంది. దీన్నిప్పుడు బాగు చెయ్యాలంటే నీ తరమా, నా తరమా!' ఇలాంటి ఆలోచనలు అతనికి కొంచెం సేదనిచ్చేవి. అంతా తన ఒళ్ళో పడేసుకుంటే అనుకోవచ్చు. తను తింటాడు, ఒకడికి పెడతాడు. డిపార్ట్‌మెంట్ డిపార్ట్‌మెంటంతా అతన్ని ఆకాశానికి ఎత్తుతోంది. భైరవమూర్తిని అనుకోడం ఏం న్యాయం! అని ఇలా అనుకున్నాడో లేదో 'చూడు రంగా, హోటల్లో క్లీనర్ని ఎప్పుడూ చూశ్ళేదూ నువ్వు? కాఫీ నువ్వు బల్లమీద కాస్త ఒలకపోశావ్ అనుకో. ఓ నల్లగుడ్డ తీసుకొస్తాడు. ఆ తడిపిన కుళ్లుగుడ్డ ఆ కాఫీ చుక్కలమీద పెడతాడు. ఆ కల్మషం చక్కగా బల్లంతా అద్దుతాడు. అదే కదూ నువ్వు క్లీనింగు అనుకుంటున్నది? అలాగేకదూ మీ ఆఫీసరుగారు అందరికీ అన్నీ పంచిపెడుతున్నదీ!' అని చిరంజీవి నవ్వినట్టు అనిపిస్తుంది. అంతటితో ఊరుకుంటాడా, 'పోనీ నువ్వు ఆ డిపార్టుమెంటు వాడివి కాదుగదా, ఇందులో నీపాత్ర ఏమిటో?'అని అడిగినట్టవుతుంది. రంగనాథానికి నిజంగా ఒళ్ళు మండుతుంది. 'గాలిపటంలా తిరుగుతున్న నాకింత నీడపట్టు చూపించాడు. మా కుటుంబానికి ఇంత ఆధారం కల్పించాడు. చచ్చేవాణ్ణి బతికించాడు. ఈ విషయంలో నోరెత్తడానికి నీకు అధికారం లేదు' అంటూ అటు తిరిగి పడుకునేవాడు. ఆ వేడిలో ఆ ఊపుతో అతనికి నిద్రపట్టేసేది. లోకల్ స్కూల్లో పిల్లలు చేరి ఒక్కొక్క క్లాసూ పైకొస్తున్న కొద్దీ, పెళ్ళాం మెడ కాస్తకాస్తగా పచ్చబడుతున్న కొద్దీ రంగనాథానికి గాఢంగా కమ్మగా నిద్ర పట్టే రాత్రులు ఎక్కువయాయనే చెప్పాలి. అయితే ఆరోజుల్లోనే అతన్ని నిలువెల్లా కుదిపి మేల్కొలిపే సంఘటన ఒకటి జరిగింది.

వారానికి రెండుసార్లేనా వెడుతున్నట్టు డెయిరీ మెయిన్‌టెయిన్ చేస్తాడుగాని భైరవమూర్తి ఏ ఆరునెలలకో ఓసారి పొద్దుటి పూట యినస్పెక్షన్ ట్రిప్స్ అంటూ వేసుకుంటాడు స్టాఫ్ సరిగ్గా పనిచేస్తున్నారో లేదో తణికీ చెయ్యడానికి—ముందు చెప్పకుండా అప్పటికప్పుడు వేసుకునే సర్‌ప్రైజు విజిట్స్ లాంటివి అవి. ఓ జీపుమీద బయలుదేరుతాడు. పిడబ్ల్యూడీ లిమిట్స్ దాటించి మరో పది పదిహేనుమైళ్లైనా ఫారెస్ట్ ఏరియాని కనెక్ట్ చేసే బైపాస్‌రోడ్డుమీద అటూ యిటూ చూసుకుంటూ ఓ ట్రిప్‌కొట్టి వస్తాడు. అప్పుడప్పుడు రంగనాథాన్ని కూడా తీసుకెళ్ళడం కద్దు. అలా బైలుదేరిన ఓనాటి అనుభవం అది.


రోడ్డుమీద జీపు వెడుతున్నప్పుడు చేస్తున్న చప్పుడిని మించి భైరవమూర్తి కబుర్లు చెబుతున్నాడు రంగనాథానికి. ఎప్పట్లా యాంత్రికంగా వింటూ తలూపుతున్నాడు.

ఉన్నట్టుండి ఓ పెద్ద కేకేశాడు భైరవమూర్తి.

'ఇదిగో నాయుడూ, విన్నే.... జీపు ఆపమంటే వినపడ్డం లేదూ?' డ్రైవరు ఆపుచేసాడు. రంగనాథం తెల్లబోయి చూశాడు. 'అదిగో చూడు దొంగముండాకొడుకు ఎలా పరిగెత్తుతున్నాడో.... పటుకో పటుకో ఇవాళ వీణ్ణి నిలువునా చీరెయ్యాలి.'

రోడ్డుకి ఎడం చేతివైపున ఓ ఏభై గజాల దూరంలో ఉన్న ఓ చింతచెట్టు బెరడు పెచ్చులు పెచ్చులుగా గొడ్డలితో కొడుతున్నాడు ఒకడు. డ్రైవరు పరిగెత్తేలోగా గొడ్డలి అక్కడే పారేసి పారిపోయాడు వాడు.

'రేంజర్లూ, ఫారెస్టుగార్డ్లూ అందరూ ఎక్కడ చచ్చేరో.... ఒకరిద్దర్ని పంపించేస్తే గాని బుద్ధిరాదు మిగిలినవాళ్ళకి. అయినా



ఎన్నిసార్లు హెచ్చరించినా ఎంత ధైర మో
ఈ కొండ వెధవలికి. దొరికేడు కాదు చ ్రం
ఒలిపించేద్దుమ లమ్డీకొడుక్కి.


పారిపోతూ కమమరుగవుతున్న ఆ ్క
పేగుల దిక్కుమాలిన వాడి దృశ్యం ఇ ంకా
కంటిముందు మంచి చెదిరిపోలేదు రంగ ధా
నికి వల్లని ఆ శరీరంలో ఎంతద రం
నుంచైనా తెల్లని మచ్చలా కనిపిస్తున్న ఆ
గోచీ మాత్రమే. ఎన్నాళ్ళు కష్టపడితే తన
దనే గొడ్డలి ఒకటి అమరిందో! జీవనా రం
అక్కడ పారేసి పారిపోయాడు, బతుక తీపి
అంతకంటె ఎక్కువదికదా!—అనుకు ్డు
డ్రైవరు డిక్కీలో పెడుతున్న గొ లిని
చూస్తూ. చర్మం తప్ప ఒలిపించెయ్య నికి
వాడి దగ్గర ఏం మిగిలిందని! 'అ హూ,
ఏవోయ్ పంతులూ, ఎందుకూ మొహం ులా
పెట్టేవ్.... నేనెందుకు ఉన్నట్టుండి ులా
రైజ్ అయిపోయానని! వాడు చేసిన కిరా
తకం నీకెలా తెలుస్తుంది మరి! అ తగా
చింతచెట్టు పెరగడానికి ఎన్నాళ్ళు పడు ందో
నీకేం తెలుసు! ఒకటికాదు రెండ ాదు
నలభై సంవత్సరాలయ్యా బాబూ! పళ్ళి ంది
నీడయిస్తుంది కలపయిస్తుంది. చెట్టు ఉప
యోగం అంతే తెలుసు నీలాంటి ్కకి.

చెట్లు పెరుగుదలని బట్టి వర్షపాతం ఉంటుం దని ఎందరికి తెలుసు! ఇదొక్కటే కాదు అటూ ఇటూ చూడు ఎన్నెన్ని చెట్లని చెక్కేశారో! చెట్టుకు బెరడు అనేది మనిషికి చర్మం లాంటిది. జీవసారం, శాప్ అంటారు చూడు, శరీరంలో రక్తంలా, అందులోంచే చెట్టు కంతటికీ సరఫరా అవుతుంది. మొదలు చుట్టూ ముందు బెరడు తీసేస్తారు. క్రమ క్రమంగా మ్రాను సన్నం చేసేస్తారు. అన్నాళ్ళు పెరిగిన అంత చెట్టూ క్రమంగా ఎండిపోయి నిలువునా కూలిపోతుంది. తలో ముక్కా కొట్టుకుపోతారు. ఈ దొంగవెధవలు ఎప్పటికైనా బాగుపడతారంటావా....మాట్లా డవేం?'

దోషి ఏం మాట్లాడగలడు! మలినమైన మనసు ఏం జవాబు చెప్పుకోగలదు! ఆ ట్రిప్ పూర్తి చేసుకుని వాళ్ళు యింటికి వచ్చేశారు. నోటికి ముద్ద వెళ్ళలేదు. ఆ రాత్రి తెల్లవార్లూ ఆ దృశ్యం అతన్ని వదల్లేదు. ఆ ప్రశ్న అతని ముందునుంచి కదల్లేదు. ఇక్కడికి రాడానికి ముందు తను ఎంత యాక్టివ్‌గా పార్టీ మీటింగ్స్‌లో పాల్గొనేవాడో తన కెవరూ చెప్పనక్కర్లేదు. ఏ చిరంజీవో వచ్చి తన తప్పు ఏదో తనకి గుర్తుచేసే దుస్థితిలో తనికలేడు. తన గుండెల్ని పిండడానికి ఆ ఒక్క ప్రశ్న చాలు.

'ఈ దొంగవెధవలు ఎప్పటికైనా బాగు పడతారా?'

స్వార్థపరులైన మేధావులు పరిస్థితుల్ని యిలాగే ఉంచితే చావా బతక్కుండావీళ్ళలాగే ఉంటారు. పొయ్యిమీద వాళ్ళకి చారెడు నూకలు దొరకవు. పొయ్యి కిందకి నాలుగు చితుకులు కావలసి వచ్చినా వాళ్ళలా 'దొంగ తనంగా' కొట్టుకోవలసిందే. టీ కాఫీ తోట లయినా, రోజ్‌వుడ్, టేకు వనాలయినా—




ఆ తోటని మొక్కనాటింది మొదలు ఫలసాయం చేతికి వచ్చేవరకూ పాటుపడేది వాళ్లే. తోటకి కంచె పెంచేదివాళ్లు. రిజర్వ్ ఫారెస్టుచుట్టూ రోడ్లూ రాళ్ళగుట్టలూ నిర్మించేది వాళ్ళు. కలప నరికేదివాళ్ళు. లారీ కెక్కించేది వాళ్ళు. వాళ్ళు లేందే అడవిలేదు. అయినా ఆ అటవీ సంపదలో వాళ్ళకి చెందిందేం లేదు. పేదవాళ్ళు చస్తే పెద్దవాళ్ళకి చావే గనక వాళ్ళని చావనివ్వకుండా 'పోడుసాగు' చేసుకోమని ప్రభుత్వం ఉదారంగా దానపట్టాలు రాసి ఇస్తుంది. అడుగుజారితే ఆనవాలు దొరకని కొండవాలులో చెమట తడిపి వ్యవసాయం చేస్తే ఆ నోటి ముందుకూడు ఎంతో చవగ్గా ఎంతో చులాగ్గా కొనుక్కుని సొమ్ము చేసుకుంటారు షావుకార్లు. శ్రమపడినా ఫలితం దక్కని యీ నిర్భాగ్యులు, సాటి మనుషుల మోసంతో ఛావు దెబ్బ తిన్న యీ నికృష్టులు అంతకంటె సహృదయులని ఏ దెయ్యాన్నో భూతాన్నో రాతినో రప్పనో నమ్మితే అది మూఢనమ్మకం అని నాగరిక ప్రపంచం నవ్వుతుంది. నిజానికి ఎవర్ని చూసి ఎవరు నవ్వాలి! దేన్ని చూసి ఏది సిగ్గుపడాలి! చెట్టు 'జీవసారం' వాడు లాగేస్తున్నాడని ఈ ఆఫీసరు బాధపడుతున్నాడా! పుట్టతేనె మొదలు కుంకుడుకాయ వరకు. చింతపండు మొదలు చీపుళ్ళ కట్టవరకు. పాలగుండ మొదలు పంది మాంసం వరకు అడవి నుంచి ఆఫీసు సిబ్బంది కొల్లగొట్టుకోని సరుకంటూ ఏముంది! కొందరు శాంక్షన్ చెయ్యడంలో కంట్రాక్టరు దగ్గిర లాలోచీపడి యిల్లునింపుకున్నది చాలక కర్రల అడితీలో మిగిలిన రద్దు ముక్క లారీతో లారీడు నెల్లాళ్ళకి ఓసారి అయినా ఫారెస్టుకాలనీకి వస్తుంది. ఇంతింత పోగుల

చ ప్పున యింటింటిముందు కట్టెలుపడేపి వె ంతుంది. పైసా ఖర్చుపెట్టకుండా వస్తున్న ఆ వంటచెరకు అటవీశాఖవారి బాబుగారి సొ మ్మ. అందుకే పట్టపగలు అందరు చ స్తూండగా పెద్దచప్పుడు చేసుకుంటూ లారీ వ ) సరకు చేరేస్తుంది. అక్కడి పిట్టతో పు గుతో మొక్కతో పుట్టిపెరిగి వృద్ధిచేసిన వా మాత్రం ఆ సీమకి పైవాడు. పరాయి వా ). ఓ కర్ర పేడు తీసుకున్నా వాడు రహస్య గా అఘోరించ వలసిందే. వాళ్ళఆస్తుల మ ) దేవుడెరుగు. ఆ అమాయకుణ్ని ఆ ఆఫీ ర్ని పక్కపక్కని ఊహించుకొని ఓ సా పరికిస్తేచాలు. ఎవరి జీవసారం ఎవరు పీల కుంటున్నారో స్పష్టంగా తెలుస్తుంది.

న్న పొద్దున్న జరిగిన ఆ సంఘటన ఈ రో సాయంకాలమైనా అతని కళ్ళముందు ను ) కదలడంలేదు. 'జ్వరం వచ్చినట్టుంది అన ం తినలేను' అంటూ కప్పుమీద కప్పు అల ఎన్నిసార్లు కాఫీ తాగేడో అతనికే తెలీ . ఔట్‌హౌస్ పెరటి వరండాలో మడ మంచంమీదకూర్చుని ఎంతసేపు ఆలోచిం గా రంగనాథానికి అంతూ దరీ కనిపించే టట్ట దు. ఆ అటవీశాఖ యిళ్ళవరసల్లో ఆ బం గా కాస్త ఎత్తుగావుంటుంది. ఆ ఔట్ హౌ లో ఆ వరండా అన్నిటికంటే యెత్తు. అక ్కడ్నుంచి చూస్తే ఇంచుమించు ఫారెస్టు కాల అంతా కనిపిస్తుంది. అస్తమిస్తున్న ఆ గార్యకాంతిలో దాన్నోసారి పరికిస్తే అద ా ఒకసారి అంటుకుని ఎట్టని మంటలు అలు కున్న భ్రాంతి కలిగింది అతనికి. ఈ సారి ేదే ఇళ్ళవరస ఫారెస్టుకాలనీ. అంటే 'అడ అంటుకోనీ' అనేటట్లు ధ్వనించింది అత . నిజంగా అలా అంటుకుంటే ఎంత బాగు ్ను! అనికూడా అనిపించింది. అందరి

శ్రమ ఫలితం కొందరికే పంచి పెడుతున్న ఈ వ్యవస్థ నిలువునా మాడి మసైపోవాలి. అప్పుడుకాని కొత్తచివుళ్ళు పుట్టవు. రద్దుని దహనం చేస్తున్నప్పుడు కొద్దిపాటి మంచి కూడా తగలబడవచ్చు. జనసామాన్య కళ్యాణంకోసం ఆమాత్రం త్యాగం తప్పని సరి. ఆ క్షణాన బయలుదేరి భైరవమూర్తిగారి కర్రలషెడ్డుకి నాలుగుపక్కలా నిప్పుపెట్టి వద్దామా అన్నంత ఉద్రేకం కలిగింది రంగనాథానికి. 'ఫారెస్టుకాలనీ! ఫారెస్టుకాలనీ!!' అని అరిచాడు అతను అప్రయత్నంగా. బరువైనచెయ్యి పడడంతో అతను ఈ లోకం లోకి వచ్చాడు. అది భైరవమూర్తిది.

'వాళ్ళ పెద్దబ్బాయి మెట్రిక్ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడటగా. ఆర్ ఈవో ఎక్జిక్యూటివ్ ఇంజనీరుగారు నీకూ మీ ఆవిడకీ బట్టలు పంపించారోయ్. వాళ్ళనే వచ్చి యిమ్మంటే వింటారా. నేను నిన్ను కుదిర్చాను కదా నా ద్వారా ఇప్పిస్తేనే వాళ్ళకి తృప్తిట. ఏమిటో పిచ్చి....ఏం బాగున్నాయా?'

రంగనాథం తల ఊపేడు యాంత్రికంగా.

'అవునూ అలా వున్నావేం? నీకేదో జ్వరం వచ్చిందటగా. ఇప్పుడెలావుంది. డాక్టర్‌కి ఫోన్ చేశానులే. ఈపాటికి వస్తూ వుంటాడు. నిన్నపొద్దుట నాతో వచ్చినప్పుడు బాగానే వున్నావు కాదుటోయ్ పంతులూ. చల్లగాలి దెబ్బ తగిలిందా యేం?

మంచంమీద పరచిన ఆ ఖరీదయినబట్టలు చూసీ, అంతటి ఆఫీసరు ఆ ఆప్యాయమైన పలకరింపుచూసీ, అతనికి పట్టిన 'జ్వరం' అప్పటికే చాలావరకూ దిగిపోయింది.'

'అవునూ నే వచ్చేసరికి ఫారెస్టు కాలనీ అంటున్నావేమిటీ?

'అదా? నే ఉత్తచేతులతో యిక్కడికి వచ్చాను. ఏదో ఆ పరమాత్ముని దయవల్ల మీలాంటివాళ్ళ ప్రాపకం లభించి యీపాటిగా బాగుపడ్డాను. అందుకనే ఈ ఫారెస్టుకాలనీ ఎప్పుడూ తలచుకొంటూ ఉంటాను. ఈ అడవి చల్లగా వుండనీ అని ఎప్పుడూ భగవంతుని ప్రార్థిస్తూ ఉంటాను' అన్నాడు.

రంగనాథం ప్రార్ధన ఊరికేపోలేదు. ఆఫీసర్లకేం ట్రాన్స్‌ఫరై వస్తూవుంటారు. పోతూ వుంటారు. ఆ ఫారెస్టుకాలనీ మాత్రం అక్కడేవుంది. దాన్తోపాటు అతనూ చిన్న యిల్లూ, కాస్తభూమి సంపాదించి అక్కడే స్థిరపడి పోయాడు. అయిదేళ్ళు దాటాక చూస్తే అంతకు మించిన ఆస్తిపరుడు ఆ చుట్టుపట్ల లేడు! □